క్లుప్తంగా

వైభవంగా లక్ష్మీగణపతి హోమం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో జరిగిన ఈ హోమంలో 22 మంది దంపతులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి యార్ల సూర్యనారాయణ , ట్రస్టు బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత


సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకోలేని రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరు చేయడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం పాలకొల్లు మండలం అరట్లకట్ట గ్రామానికి చెందిన దిగమర్తి వెంకటేశ్వరరావుకి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.40 వేల చెక్కును గుడాల గోపి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పార్టీ నాయకులు అంబటి శేషగిరిరావు, మామిడి వెంకటేశ్వరరావు (బాబు) పాల్గొన్నారు.

ఆడపిల్లలకు విద్య ఎంతో అవసరం

పాలకొల్లు అర్బన్: ఆడపిల్లను చదివిస్తే ఆ కుటుంబం అంతా చదువుకున్నట్లేనని అంగన్వాడీ సూపర్‌వైజర్ ఎస్ఎన్ మల్లేశ్వరి అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో శుక్రవారం ఆడపిల్లలను చదవిద్దాం–ఆడపిల్లలను రక్షిద్దాం కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగాహన సదస్సులో మల్లేశ్వరి మాట్లాడారు. యుక్తవయస్సు రాగానే శారీరకంగా కలిగే మార్పులపై కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. అలాంటి సంఘటనలు ఎక్కడైనా జరిగితే తక్షణం ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ ఆర్.దివ్యభారతి, వెల్ఫేర్ అసిస్టెంట్ రాఘమణి, ఎంఎల్‌హెచ్‌పీ సజిని, ఏఎన్ఎం ఆర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నేడు, రేపు ఓట్ల నమోదు, సవరణ శిబిరాలు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గంలో 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు హక్కు నమోదుకు ఈ నెల 2, 3 తేదీల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు నియోజకవర్గ ఎలక్టోరల్ రిటర్నింగ్ ఆఫీసర్ కేసీహెచ్ అప్పారావు తెలిపారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఓటరుగా నమోదు చేసుకునేవాళ్లు ఫారం–6లో వివరాలు తెలియజేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాలు అందజేయాలన్నారు. అలాగే పోడూరు, యలమంచిలి, పాలకొల్లు మండలాలు, పాలకొల్లు పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.

ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలి

పెనుగొండ: 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలని పెనుగొండ తహసీల్దారు ఎస్.గురుమూర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ జీవీవీ నాగేశ్వరరావు, ఎస్సై ఎస్ఎన్ఎస్ రమేష్, ఎంపీడీఓ ఎస్.శ్రీనివాస దొర పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

నరసాపురం: పట్టణంలోని వివిధ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న 7 వలంటీర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చినట్టు మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. 18 ఏళ్ల వయస్సు కలిగి, 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని చెప్పారు. రిజర్వేషన్‌లు, ఇతర వివరాలు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి తెలసుకోవాలని చెప్పారు.

9న జాతీయ లోక్ అదాలత్

నరసాపురం: జాతీయ లోక్ అదాలత్‌ను ఈ నెల 9న నిర్వహించనున్నట్లు నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.విజయదుర్గ సూచించారు. శుక్రవారం లోక్ అదాలత్ నిర్వహణపై నరసాపురం , మొగల్తూరు, యలమంచిలి మండలాల పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి విజయదుర్గ మాట్లాడుతూ కేసులు రాజీ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో జడ్జి కె.శ్రీనివాస్, నరసాపురం ఇన్‌చార్జ్ డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేలు జరిగితేనే మళ్లీ ఆశీర్వదించండి

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం: ఎన్టీఆర్ కాలనీ సచివాలయం వద్ద మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


పాలకొల్లు అర్బన్: 2వ సచివాలయం వద్ద ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు


మొగల్తూరు: పాతపాడు మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


యలమంచిలి: దొడ్డిపట్లలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి


పోడూరు: వద్దిపర్రులో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న నాయకులు


పెనుగొండ: సచివాలయం-03లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

నరసాపురం: తన పాలనలో మేలు జరిగింది..కుటుంబంలో మంచి జరిగిందని భావిస్తేనే మళ్లీ ఆశీర్వదించమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ ప్రజాప్రతినిధులుగా తాము ప్రజలను అడుగుతున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 21,22 వార్డులకు సంబంధించి పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ 11వవార్డు సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముదునూరి నాలుగేళ్ల పాలనలో సచివాలయ వారీగా ఎంత లబ్ధి కలిగిందో? వివరించారు. 21,22 వార్డులు రెండింటిలో రూ 30.76 కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేశామని వివరించారు. అనంతరం ప్రగతి నివేదికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బులిమస్తాన్, జిలెళ్ల దిలీప్, తాడి సునీత, కొప్పినీడి శివాజీ, తాడి భరత్, గోరు సత్తిబాబు, కావలి నాని, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు భూసరపు జయ పాల్గొన్నారు.

పాతపాడులో..

నరసాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం మొగల్తూరు మండలంలోని పాతపాడు గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయా గ్రామాల ప్రగతి నివేదిక ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు.

సంక్షేమ పథకాలు అందించడం సీఎం జగన్‌కే సాధ్యం

పాలకొల్లు అర్బన్: పేదలకు సంక్షేమ పథకాలు అందించడం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పట్టణంలోని 4,5,6 వార్డులకు సంబంధించి 2వ సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన సీఎం జగన్‌ను మళ్లీ సీఎంగా చేసుకోవాలని బాధ్యత ప్రతీ అక్క చెల్లెమ్మల మీద ఉందన్నారు. ఈ సందర్భంగా 4,5,6 వార్డులకు గత నాలుగేళ్లలో రూ.20,21,48,454 ప్రయోజనం కలిగిందని గుడాల గోపి వివరించారు. దీనికి సంబంధించిన ఫ్లెక్సీని గుడాల గోపి ఆవిష్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు తలుపూరి భుజంగరావు, సన్నిశెట్టి లీలాభవన్నారాయణ, పట్టణ సచివాలయ కన్వీనర్–2 మోర్త గిరీష్ తదితరులు పాల్గొన్నారు. ఇంటికి పెద్ద కొడుకులా వ్యవహరిస్తూ పేదల జీవన ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తున్న వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని లబ్ధిదారులు ఆశీర్వదించాలని జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు అన్నారు. పాలకొల్లు మండలం గవరపేట గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత నాలుగేళ్లలో గ్రామానికి కలిగిన ప్రయోజనాలు సూచించే ఫ్లెక్సీని గోవిందరాజుల నాయుడు ఆవిష్కరించారు. సర్పంచ్ పొలిమేర వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, మాజీ సర్పంచ్ యల్లపు వెంకటరమణ, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బీశెట్టి నరసింహస్వామి (బాబ్జి), పరసాల సూరిబాబు, తండా ఇస్సాక్‌రాజు, కర్రి జోగయ్య పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి జగనన్నతో నడుద్దాం

యలమంచిలి: రాష్ట్రాభివృద్ధికి ప్రజలంతా జగనన్నతో కలసి నడవాలని ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి కోరారు. దొడ్డిపట్ల గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రకారం నవరత్నాలకే పరిమితం కాకుండా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసిన ఘనత జగనన్నది అన్నారు. ముందుగా దొడ్డిపట్ల గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదిలీలో 25 పథకాల ద్వారా 22.32 కోట్లు, పరోక్ష నగదు బదిలీలో మరొక 8 పథకాల ద్వారా 12.04 కోట్లు, గ్రామాభివృద్ధికి ఖర్చు చేసిన రూ.3.0 కోట్ల వెరసి మొత్తం రూ.37.36 కోట్లు వివరాలతో కూడిన బోర్డులను ఆమె ప్రారంభించారు. అనంతరం దొడ్డిపట్ల సెంటర్లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్ చెల్లుబోయిన ప్రమీలకుమారి, వైస్ ఎంపీపీ కొప్పాడి శ్రీనుబాబు, ఎంపీటీసీ సభ్యులు దేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు, కంబాల తిరుమల వెంకటేశ్వరరావు, నాయకులు కానూరి కృష్ణారావు, కల్యాణం గంగాధరరావు, కోళ్ల వెంకటేశ్వరరావు, పితాని బాలాజీ, పెసంగి నాగేషు, కడిమి బాలరాజు, చెల్లుబోయిన నాగరాజు, బోనం బులి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వద్దిపర్రులో..

పోడూరు: ఇంటింటికీ సంక్షేమ పథకాలు ప్రవాహంలా చేరాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పితాని చిన్నా అన్నారు. వద్దిపర్రు గ్రామంలో శుక్రవారం సర్పంచ్ వడ్లపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధి వివరాలతో కూడిన ఫ్లెక్సీను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. సభలో ముఖ్యఅతిథిగా హాజరైన మండల కన్వీనర్ పితాని చిన్నా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో రాష్ట్ర ప్రజలంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై ఎంతో నమ్మకాన్ని పెంచుకున్నారన్నారు. కార్యక్రమంలో రావిపాడు సర్పంచ్ పెన్మెత్స విజయలక్ష్మి, ఈటీపీ ఆర్‌డీ ఎం.బలరామరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్లపాటి ఆనందరాజు, ఏఎంసీ డైరెక్టర్ వడ్లపాటి సురేష్, మామిడిశెట్టి భద్రయ్య, అందే నాగేశ్వరరావు, జల్లి మురళీకృష్ణ, వడ్లపాటి సుధాకర్ పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి అండగా నిలిచినందుకే సీఎం జగన్ కావాలంటూ కోరుకుంటున్నారని పెనుగొండ ఏఎంసీ వైస్ చైర్మన్ తానేటి నాగ మల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం పెనుగొండ సచివాలయం –03లో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా డిజిటల్ బోర్డు ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, మండల సేవాదళ్ కన్వీనరు బాలం సత్తిరాజు, సచివాలయ మండల కన్వీనరు సాకా సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకుడు పోడూరి రామయ్య, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు షేక్ షరీఫ్, గుడాల యేసు, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి వస్, ఎస్సీ సెల్, బీసీ సెల్‌ల మండల కన్వీనర్లు పలివెల శ్రీను, కాసాని శ్రీను పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: రాష్ట్రంలోఅవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు అన్నారు. శుక్రవారం నెలమూరు గ్రామంలో సర్పంచ్ కుచ్చర్లపాటి మంగతాయారు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మెయిన్ సెంటర్లో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. పంచాయితీ వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, సొసైటీ అధ్యక్షులు దాట్ల గోపాలకృష్ణంరాజు, ఎంపీటీసీ నాగరాజు లక్ష్మి, వెంకటరామరాజు, ఉపసర్పంచ్ కోయి మోహన్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కుచ్చర్లపాటి వెంకటరామరాజు, మాజీ సర్పంచ్ నేలపూడి రాజేశ్వరరావు, రామలింగ సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి


నరసాపురం: ప్రభుత్వాసుపత్రి వద్ద ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి


పాలకొల్లు అర్బన్: ప్రభుత్వాసుపత్రిలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


పాలకొల్లు సెంట్రల్: హెచ్‌ఐవీ పేషెంట్లకు నిత్యావసరాలు అందిస్తున్న దాతలు

నరసాపురం: ఎయిడ్స్ మహమ్మారిని సమాజం నుంచి తరిమి కొట్టాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా నరసాపురం ప్రభుత్వాసుపత్రి ఐసీడీఎస్ విభాగం, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైయివేట్ కళాశాలల విద్యార్థులతో కలిసి ఎయిడ్స్ అవగాహనా ర్యాలీ చేశారు. ఏరియా ప్రభుత్వాసుపత్రి వద్ద ర్యాలీని ప్రారంభించిన ముదునూరి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం ఎయిడ్స్ మరింత భయపెట్టిందని, సమాజానికి ప్రమాదకరంగా మారిందన్నారు. తర్వాత కాలంలో ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతో ఎయిడ్స్ ప్రమాదం కొంతవరకూ తగ్గిందని చెప్పారు. అయితే ఈ మహమ్మారిని పూర్తిగా తరిమి కొట్టాల్సిన అవసరమైతే ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జాన్ హారీసన్ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన జీవన విధానంతో ఎయిడ్స్‌ను తరిమికొట్టొచ్చని చెప్పారు. గర్భం దాల్చిన తరువాత భార్యా, భర్తలు తప్పనిసరిగా ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలని చెప్పారు. ఐసీటీసీ ప్రతినిధి జేసుప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎయిడ్స్ పరీక్షలు ఉచితంగా చేస్తారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ సాగింది. అంబేడ్కర్ సెంటర్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, వైఎన్, స్వర్ణాంధ్ర, బీజీబీఎస్ మహిళా కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన ఉండాలి

పాలకొల్లు అర్బన్: ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డా. అడ్డాల ప్రతాప్‌కుమార్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. గర్భిణులకు ఎయిడ్స్ వ్యాధి సోకితే పుట్టబోయే బిడ్డకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ డా.ఎం నవ్యజీవన్, ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పీహెచ్ఎన్ ఎలిజబెత్, ఫార్మాసిస్ట్ పీవీ స్వామి, సూపర్‌వైజర్లు జి ఉదయచంద్ర, ఎస్‌కే అమశేశ్వరరావు, డి కమల, కె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో....

ఎయిడ్స్ వ్యాధి సోకకుండా ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే వ్యాధి సోకిన వ్యక్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పౌష్టికాహారం తీసుకుంటే జీవిత కాలం బతకవచ్చని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డా.చినిమిల్లి గణపతిరావు, చెన్ను విజయ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎయిడ్స్ అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ పి విజయకుమారి, వైద్యులు సుధీర్, రాంబాబు, రిచర్డ్‌బూన్, పి ఉష, సునీత, ప్రశాంతి, భవాని, రేణుక, స్టాఫ్ నర్సులు పద్మావతి, ఫాతిమాబీ, సుజాత, సాయి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి.యామిని అధ్యక్షతన పట్టణంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యామిని మాట్లాడుతూ హెచ్‌ఐవీ సోకిన పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు. దత్తత గ్రామాలైన యాళ్లవానిగరువు, అడవిపాలెం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.రామకృష్ణ, డాక్టర్ వి విజయలక్ష్మి, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి జోస్య్న తదితరులు పాల్గొన్నారు. స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి నిరోధక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, పి.విజయలక్ష్మి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా 25 మంది బాధిత మహిళలకు వారి పిల్లలకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు, సెక్రటరీ కలిదిండి రామరాజు, ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జీవీఎస్‌వీఆర్ఎం పాఠశాలలో

స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. స్థానిక వీవర్స్ కాలనీ పీహెచ్‌సి సిబ్బంది పాఠశాలలోని విద్యార్థులకు పరీక్షలు చేసి ప్రతి విద్యార్థికి హిమోగ్లోబిన్ పది శాతం ఉందని తెలియజేశారు. ప్రతీ గురువారం ప్రభుత్వ సరఫరా చేస్తున్న ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్‌ను భోజనం అనంతరం విద్యార్థులకు వేయాలని ప్రధానోపాధ్యాయుడు రాయపూడి భవానిప్రసాద్‌కు సూచించారు.

శాంతిమార్గం నింపిన మహనీయుడు ఏసుక్రీస్తు


మాజీ మంత్రిని సన్మానిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు

పెనుమంట్ర: ప్రపంచ దేశాలకు తమ శాంతిమార్గం ద్వారా వెలుగులు నింపిన మహనీయుడు ఏసుక్రీస్తు అని ఆయన మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా సకల మానవాళి సుఖసంతోషాలతో జీవించగల్గుతున్నారని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. పెనుమంట్ర మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పెనుమంట్ర రాజీవ్ కాలనీలో జరిగిన ఐక్య క్రిస్మస్ ఆరాధన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగనాథరాజును ఘనంగా సత్కరించారు. సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక ప్రసన్నకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ ఎం.జాన్సన్, దైవ సేవకులు డాక్టర్ శేఖర్‌బాబు, ఆలమూరు, మార్టేరు ఎంపీటీసీలు పలివెల ఆశాలత, ప్రేమ్‌కుమార్, కర్రి అనురాధ జోగిరెడ్డి ,పాస్టర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎం.మోజేస్, అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

శాంతి స్థాపకుడు క్రీస్తు

పెనుగొండ: సమాజంలో శాంతి ప్రజ్వరిల్లాలన్న ఆకాంక్షతో శాంతిని కోరుకొన్న శాంతి స్థాపకుడు క్రీస్తు అని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శుక్రవారం రాత్రి పెనుగొండ పంచాయతీ పార్కు వద్ద మండల పాస్టర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

పారదర్శకంగా భూహక్కు పట్టాల పంపిణీ


తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు కృతజ్ఞతలు తెలుపుతున్న లంకభూమి సాగు రైతులు

పెనుగొండ: 50 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న లంకభూముల రైతులకు భవిష్యత్‌లో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూహక్కు పట్టాలను పారదర్శకంగా పంపిణీ చేశారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు తెలిపారు. సిద్ధాంతం మధ్యస్థలంకలో సాగు రైతులకు భూహక్కు పట్టాలను అందించాలని కోరుతూ తూర్పుపాలెంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గోదావరి వరదల్లో ఓ రైతు ఆవేదన నుంచి భూహక్కు పట్టా పంపిణీ పథకం రూపుదిద్దుకుందని వివరించారు. పెదమల్లంలో ప్రతీ వరదకూ ఇబ్బందులు పడుతున్నామని ఓ రైతు చెప్పడంతో సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లడంతో భూహక్కు పట్టాలు అందించి, ప్రతీ ఏటా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా శాశ్వత సమస్యకు పరిష్కారం చేయాలని సూచించారన్నారు. దీనికి అనుగుణంగా దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతీ రైతుకు పారదర్శకంగా పట్టాలు అందించామన్నారు. ప్రలోభాలు, అసత్య ప్రచారాలకు మోసపోవద్దన్నారు. సిద్ధాంతం మధ్యస్థలంకలోనూ సర్వే నిర్వహించి, ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో సిద్ధాంతం మధ్యస్థ లంకకు చెందిన రైతులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లు బాధ్యతగా పని చేయాలి


పోడూరులో సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

పోడూరు: గ్రామాల్లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంతో బాధ్యతగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ పిలుపునిచ్చారు. పోడూరు మండలపరిషత్ ఆవరణలో శుక్రవారం 2022–23 సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై మండల స్థాయిలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఎంపీపీ సుమంగళిసాగర్ అధ్యక్షత వహించారు. సభలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో కూలీలందరికీ పనులు కల్పించాలనీ, పని దినాలకు తగ్గ వేతనాలు కూలీలకు అందేలా ఎన్ఆర్‌జీఈఎస్ సిబ్బంది కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు నిర్వహించుకున్న లబ్ధిదారులకు త్వరితగతిన సకాలంలో బిల్లులు అందేలా చూడాలని, ఉపాధిహామీ కూలీలందరికీ హార్టికల్చర్‌పై అవగాహన కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి ఏవీ విజయలక్ష్మి, డీఆర్‌డీఏ డీబీఎం మురళీకృష్ణ, ఎస్ఆర్‌పీ మన్మథరావు, మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.